చిత్తూరు
8
శుక్రవారం
21 ఆగస్టు 2015
ఆంధ్రజ్యోతి




అవార్డులను
అందుకుంటున్న
గద్దె అనురాధ

# జీవన విధానంలో మార్పు రావాలి

- నోబుల్ శాంతి బహుమతి గ్రహీత, పద్మవిభూషణ్ డాక్టర్ రాజేంద్ర కె.పచౌరి
- పలువురికి భారత్‌రత్న రాజీవ్‌గాంధీ నేషనల్ అవార్డు ప్రదానం


శివపుత్రప్ప


ఎంకే రఫీఖా


సూపీ నారికట్టేరి


దినేష్ గజేంద్రన్

**తిరుపతి కల్చరల్:** మానవుడి జీవన విధానంలో మార్పు రావాలని నోబుల్ శాంతి బహుమతి గ్రహీత, పద్మవిభూషణ్, డైరెక్టర్ జనరల్ టీఈఆర్ఐ (న్యూఢిల్లీ) డాక్టర్ రాజేంద్ర కె..పచౌరి పిలుపునిచ్చారు. గురువారం తిరుపతిలో సులభ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్స్ (న్యూఢిల్లీ), రాజీవ్‌గాంధీ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ డెవలప్‌మెంట్ (శ్రీపెరంబుదూర్) సౌజన్యంతో అకాడమీ ఆఫ్ గ్రాస్‌రూట్స్ స్టడీస్ అండ్ రీసెర్చ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందించిన వారికి భారత్‌రత్న రాజీవ్‌గాంధీ నేషనల్ అవార్డ్స్-2014 ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రాజేంద్ర కె.పచౌరి ప్రసంగించారు. మానవాళి ఆరోగ్యానికి పెనుసవాళ్లుగా పరిణమిస్తున్న పారిశుధ్య సమస్యలు, వాతావరణ కాలుష్యం నుంచి బయట పడాలంటే.. జీవన విధానంలో మార్పు అవసరమన్నారు. ప్రజా సేవల కార్యక్రమాలను మరింతగా ప్రక్షాళన చేయాల్సి ఉందన్నారు. దేశంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలను తీసుకువచ్చారన్నారు. గ్రామ పునాదులపైనే మనదేశ భవిత ఆధారపడి ఉందన్నారు. మాజీ వీసీ, రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం ప్రొఫెసర్ వీఆర్ పంచముఖి మాట్లాడుతూ.. పరిశుభ్రమైన గ్రామాల ద్వారా మాత్రమే పవిత్రమైన భారత్ నిర్మాణం జరుగుతుందన్నారు. గ్రామీణుల్లో స్వచ్ఛభారత్ ద్వారా మార్పులు వస్తున్నాయన్నారు. ద్రవిడ విశ్వవిద్యాలయ మాజీ వీసీ ప్రొఫెసర్ పీవీ అరుణాచలం అధ్యక్షతన జరిగిన ఈ సభలో రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ కే.చంద్రమౌళి, ఏజీఆరోఎస్ఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ డి.సుందరరామ్, కో-డైరెక్టర్‌లు భారతీ సుందరరాయ్, మాజీ స్పీకర్ డాక్టర్ అగరాల ఈశ్వరరెడ్డి, ఎంఏఐపీసీ సెక్రటరీ ప్రొఫెసర్ సి.స్వరాజ్యలక్ష్మి ప్రసంగించారు. గ్రామీణ పారిశుధ్యం - భవిష్యత్, స్వచ్ఛభారత్ ప్రణాళికలపై రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు.

## అవార్డులు వీరికే..

జిల్లా పంచాయత్ నేషనల్ అవార్డ్స్ -2014 కింద కృష్ణా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ (మచిలీపట్నం),తాలూకా పంచాయతీ నేషనల్ అవార్డ్స్ -2014 కింద కర్ణాటక-గుల్బార్గ తాలూకా అఫ్జల్‌పూర్ పంచాయతీ అధ్యక్షుడు శివపుత్రప్ప, దేవేంద్రగౌడ్, గ్రామపంచాయతీ నేషనల్ అవార్డ్స్ -2014 కింద కేరళ రాష్ట్రం - మాలాప్పపురం జిల్లా పుల్లమంతోవి గ్రామ సర్పంచ్ ఎంకే రఫీఖాకు, అదేవిధంగా కేరళ రాష్ట్రం కోజీకోడ్ జిల్లా నాదపురం సర్పంచ్ సూపీ నారికట్టేరిలకు, యువశక్తి అవార్డు -2014 కింద తమిళనాడు - వేలూరుకు చెందిన ఆడాషిఎస్ డ్రీమ్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు దినేష్ గజేంద్రన్ ఈ అవార్డులందుకున్నారు.